భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

17, ఏప్రిల్ 2026, శుక్రవారం | భారత్ సమాచార్

# వెల్దుర్తిలో ‘అరైవ్ అలైవ్’ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం




భారత్ సమాచార్, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో వెల్దుర్తి రైతు వేదిక వద్ద ‘అరైవ్ అలైవ్’ 4వ విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం వెల్దుర్తి ఎస్సై రాజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఇన్చార్జి ఎమ్మార్వో శ్రీనివాస్, వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝూన్సీ, డాక్టర్ శిరీష, విద్యుత్ శాఖ ఏ ఈ పెంట్యా నాయక్, సర్పంచులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరంపై అధికారులకు,ప్రజాప్రతినిధులకు వివరించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులు కోరారు. కార్యక్రమాన్ని వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

© 2026 Bharath Samachar